రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com
ప్రకాశం
జిల్లా వార్తలు



## కాలినడకన తిరుగుతూ..

# పారిశుద్ధ్యాన్ని పరిశీలిస్తూ..



* కందుకూరులో మొదటి 4 వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటూరి విస్తృత పర్యటన
* పారిశుద్ధ్యంపై స్థానికుల ద్వారా అభిప్రాయ సేకరణ
* సిబ్బంది పనితీరు సరిగా లేదని పలుమార్లు ఆగ్రహం
* పెండింగ్ రోడ్లు, కాలువల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

**కందుకూరు, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మున్సిపాలిటీలోని పలు వార్డుల పర్యటనకు శ్రీకారం చుట్టారు. అధికారులు, నాయకులతో కలిసి... కాలినడకన వార్డుల్లో కలియదిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి పలకరిస్తూ... సమస్యలు తెలుసుకున్నారు. 1 నుంచి 4 వార్డుల పరిధిలోని ఉప్పుచెరువు, జనార్ధన కాలనీ, టీఆర్ఆర్ కాలేజీ పడమర వైపు, బలరామయ్య తోట, ఆర్టీసీ డిపో ఉత్తరం వైపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. కొన్నిచోట్ల రోజుల తరబడి సైడ్ కాలువలు శుభ్రం చేయడం లేదని, ఫలితంగా దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.



కాలువలలో నిలిచిన మురుగునీరు, పేరుకుపోయిన చెత్తను ఎమ్మెల్యే కి స్వయంగా చూపించారు. ప్రతిబజారులో మురుగునీటి పారుదల, శానిటేషన్‌ను ప్రత్యేకంగా పరిశీలించి మున్సిపాలిటీ సిబ్బందిపై పలుసార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, ఎన్నిసార్లు హెచ్చరించినా తీరు మారడం లేదన్నారు. ఇకనుంచి తరచుగా వార్డుల్లో ఆకస్మికంగా పర్యటిస్తానని చెప్పారు. 3వ వార్డు ఎన్జీవో కాలనీ భూములు 15 సంవత్సరాలుగా నిషేధిత 22ఏ జాబితాలో ఉంటే, తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన విషయాన్ని స్థానికులకు ఎమ్మెల్యే గుర్తుచేశారు. సమస్య తీరిపోయినందున, కాలనీలో అన్ని రోడ్లు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ డిపోలో చెత్త పేరుకుపోయి ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించి, డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని డిపోమేనేజర్‌కు సూచించారు. అలాగే, డిపో ఉత్తరంవైపు రోడ్డులో సైడ్ కాలవపై ఆక్రమణలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ అనూషను ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మించుకునే వారికి నోటీసులు ఇచ్చి, వ్యర్థాలను సైడ్ కాలువల్లో వెయ్యకుండా చూడాలన్నారు. నాలుగు వార్డుల్లో ఇంకా నిర్మించాల్సిన సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆర్థిక వనరులను బట్టి, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పూర్తి చేయాలన్నారు. డ్రైనేజీ నిర్మాణాల్లో లెవెల్స్ సక్రమంగా పాటించకపోతే, సదరు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు నిలిపివేయాలని కూడా ఎమ్మెల్యే ఆదేశించారు. స్థానిక నాయకులు ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ, శానిటేషన్ పై దృష్టిపెట్టాలని,





ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ సిబ్బందికి నిర్దేశం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ అనూష, డిఈ గణపతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్యభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, వార్డు అధ్యక్షులు చల్లా మహేంద్ర, పువ్వాడి కోటయ్య, పొడపాటి మాధవ, పార్టీ నాయకులు ముచ్చు వేణు, గడ్డం మాలకొండయ్య, పులి నాగరాజు, చుండూరి శ్రీను, యర్రా ముసలయ్య, పువ్వాడి మురళి, మచ్చా మనోహర్, నల్లూరి సూర్యనారాయణ, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, పీలా శ్రీను, మంచిరాజు మురళీమోహన్, సవిడిబోయిన వెంకటకృష్ణ, గుర్రం మధు, షేక్ కాలేషా, సుబ్బరాజు, వడ్డేళ్ళ రవిచంద్ర, నందనవనం రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీర్చడానికే..

# చంద్రన్న అన్నాక్యాంటీన్

* రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి
* సింగరాయకొండలో అన్నా క్యాంటీన్ ప్రారంభం
* ప్రజలతో కలిసి అన్నా క్యాంటీన్‌లో భోజనం



**సింగరాయకొండ, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** పేదల ఆకలి తీర్చడం కోసం చంద్రన్న అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. బుధవారం సింగరాయకొండ లో అన్నా క్యాంటీన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవాడికి పట్టెడన్నం పెట్టడం కంటే మించిన ఆనందం ఏముందన్న.. ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్లు ప్రారంభించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదల ఆకలి తీర్చుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో మొదటి విడతగా పట్టణ ప్రాంతాల్లో 207, నేడు రెండో విడతగా గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా ప్రతి రోజు 2.20 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామని ఇదొక చరిత్ర అని, ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రాంతానికి అన్నా క్యాంటీన్ ఏడు సంవత్సరాలు కల అని ఆయన అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో శుక్రవారం యర్రగొండపాలెం, దర్శి, సింగరాయకొండలో మధ్యాహ్న భోజనంతో ప్రారంభించుకున్నామన్నారు. ఈ క్యాంటీన్ ద్వారా ఉదయం 5 రూపాయలకే టిఫిన్, మధ్యాహ్నం 5 రూపాయలకే భోజనం, పట్టణ ప్రాంతాల్లో రాత్రి కూడా పెడుతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవసరం ఉంటే పెట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సింగరాయకొండలో 3 కోట్లతో రోడ్డు వెడల్పు చేస్తున్నామన్నారు. సింగరాయకొండ సెంటర్లో ఎలక్ట్రికల్ స్తంభాలు పెట్టి రెండు వైపుల లైట్లు వేస్తామన్నారు. వ్యవసాయ సహకార సంఘం కనుమల్ల వారి ఆధ్వర్యంలో సూపర్ బజార్ ను కట్టబోతున్నాం అని మంత్రి తెలిపారు. అవసరాన్ని బట్టి ఇంకో రెండు కూడా తెస్తామన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన సరుకులు ఇస్తామన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత, ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. ఇనామ్ భూముల కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని త్వరలో దానిని కూడా పరిష్కరిస్తామన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పిల్లలు, వృద్ధులు అనవసరంగా బయట తిరగవద్దని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్లో మంత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పాల్గొన్నారు.







## గ్రూప్-2 విజేతకు అభినందన

**కందుకూరు, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలోని ఆదిఆంధ్రకాలనీకి చెందిన పర్సు సురేష్ ఇటీవల జరిగిన గ్రూప్-2 పరీక్ష ల్లో ఉత్తమ ఫలితం సాధించి సబ్ రిజిస్టర్‌గా ఎంపికయ్యారు. గతంలో రెవిన్యూ డిపార్ట్మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ... కష్టపడి ఉద్యోగం సాధించారు. ఈ నేపథ్యంలో... శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావుని.. సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అతనిని ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నాయకులు పర్సు నాగేశ్వరరావు, చదలవాడ కోటేశ్వరరావు, ఐజాక్, రామయ్య తదితరులు సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## వేసవి తాపం తీర్చేందుకు

## చలివేంద్రాలు దోహదం


* రవాణా శాఖ ఉప కమిషనర్ సుశీల



**టంగుటూరు, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** వేసవి తాపం తీర్చుకునేందుకు, ఎండ బెట్ట నుండి సురక్షితంగా ఉండేందుకు చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిలా రవాణా శాఖ ఉప కమిషనర్ సుశీల పిలుపునిచ్చారు. టంగుటూరు లారీ యాజమానుల సంఘం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి సంఘాలు, దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ చలివేంద్రాలు ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు లారీ యాజమానుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సహాయం

**కందుకూరు, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలోని ముత్తరాశిపాలెంకు చెందిన మత్స్యకార సంఘం సభ్యుడు చింతరబోయిన రమేష్ అనారోగ్యం కారణాలతో మృతి చెందారు. మత్స్యకారుల సంఘం నాయకుడు కొంగల నాగరాజు సంఘంలోని సభ్యులతో కలిసి చింతరబోయిన రమేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చులకు పది వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. సౌమ్యుడు, మితభాషి అయిన రమేష్ చిన్న వయసులోనే మృతిచెందడం బాధాకమని సంఘం నాయకుడు కొంగల నాగరాజు విచారం వ్యక్తం చేశారు. ముత్తరాశి మత్స్యకారులు కందుకూరు పట్టణ ప్రాంతంలో ఎక్కడైనా నివాశం ఉంటూ అనుకోని పరిస్థితులలో మృతి చెందిన యెడల వారి కుటుంబాలకు కందుకూరు మత్స్యకారుల సంఘం తరుపున అండగా వుంటామని అన్నారు. మత్స్యకారుని మృతి విషయం తెలుసుకున్న టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు చింతరబోయిన రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు మోసంగి కోటేశ్వరరావు, రుద్రబోయిన రాజు, బయ్యా నాంచారయ్య, కొండెబోయిన శ్రీనివాసులు, బాలిబోయిన తిరుమలరావు, గుబ్బరబోయిన రామరాజు. మోసంగి ప్రసాద్, బైనీడి చిన్నారావు, రాజు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీహెచ్ శివకృష్ణ, సీహెచ్ వేణు, బైనీడి రమేష్, బాలిబోయి బాలాజీ, హరి, రాజు, వెంకట్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టిలో మాణిక్యం భానుశ్రీ

* జిల్లా ప్రథమ, రాష్ట్రంలో ద్వితీయ స్థానం పొందడం సింగరాయకొండకి గర్వ కారణం






**సింగరాయకొండ, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** చదువు సంస్కారం, క్రమశిక్షణ, కఠోర శ్రమ సమయ పాలన అలవాటు చేసుకుంటే విద్యలోనే కాదు. దేనిలో అయినా ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, జన్మభూమికి గౌరవం తెచ్చి పెట్టవచ్చని ఇంటర్ పరీక్షా ఫలితాలలో రాష్ట్ర ద్వితీయ, జిల్లా ప్రథమ స్థానం పొందిన అగ్రిబోయిన భానుశ్రీ నిరూపించింది. ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 991 మార్కులను సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్, రాష్ట్ర స్థాయి ర్యాంక్‌ను భానుశ్రీ సాధించింది. తమ సాటి ఉపాధ్యాయుడు రాంబాబు కుమార్తె సాధించిన విజయంపై సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడైన రాంబాబు కుమార్తె అగ్రిబోయిన భాను శ్రీ ఈ విశిష్ట విజయాన్ని సాధించడం పట్ల వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. భానుశ్రీ కి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భానుశ్రీ చదివిన శ్రీ సాయిరాం జూనియర్ కాలేజ్, ఒంగోలు కళాశాల యాజమాన్యాన్ని కూడా ఈ సందర్భంగా అభినందించారు. అభినందనలు తెలిపిన వారిలో భానుశ్రీ తాత వేల్పుల సింగయ్య, సీనియర్ తెలుగుదేశం నాయకుడు దామచర్ల పూర్ణ చంద్ర రావు, చిన్నాన్న సుధాకర రావు, మామయ్య వెంకట్రావు, సర్వ శిక్ష అభియాన్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ మసనం జాలరత్నం, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్స్ చైర్మన్ మర్రిబోయిన శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు అంబటి బ్రహ్మయ్య, నూకసాని వెంకటేశ్వర్లు, శీలం ప్రసాదరావు, అంబటి ప్రసాదు, సుల్తాన్ భాష, సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ సనాతన ధర్మ కార్యకర్త డా పెట్లూరి వేంకటేశ్వరరావు, అగ్రిబోయిన రాంబాబు అభినందించారు.

## మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపిన నూకసాని



**కొండేపి, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షునిగా తనను నియమించినందుకు తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో బుధవారం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన ఈ పదవికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు

## ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉంటాం

* రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి
* ఏపీ పీటీడీ ఎంప్లాయిూస్ యూనియన్ రాష్ట్ర మహాసభ

**ఒంగోలు, ఏప్రిల్ 15 (జాతీయ వార్త):** ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉండి, వారి సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం ఒంగోలు నగరంలోని బృందావన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయిూస్ యూనియన్ 28వ రాష్ట్ర మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ, అభివృద్ధి ప్రభుత్వమని చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి ఈశ్వరయ్య ఆర్టీసీ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, ఈడీ కేఎస్. బ్రహ్మానందరెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రజారవాణాధికారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546